ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట



## ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి వినతి



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్ ఆవుల రాజిరెడ్డి గురువారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని మంత్రి కోరినట్లు వారు తెలిపారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పలు గ్రామాలకు కొత్త బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నూతనంగా ప్రవేశపెట్టే ఎలక్ట్రికల్ బస్సులు నర్సాపూర్ డిపోకు కేటాయించాలని, రాష్ట్రంలో ఆధ్యాత్మిక దేవాలయాలకు వెళ్లే విధంగా బస్సు సౌకర్యాలు కల్పించాలని, నూతనంగా ఏర్పడిన మండలాలకు గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయాలని, మంత్రిని కోరినట్లు వారు తెలిపారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్, మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్, గంగాధర్, వెంకటరామిరెడ్డి, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘నీట్’తో ఆగమాగం

## అవకతవకలపై విచారణ జరిపించండి: ఎఐఎస్ఎఫ్




ప్రజాపక్షం/తొర్రూరురూరల్ : నెట్, నీట్ పేపర్ లీకేజిలని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయింది. మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల నాయకులు కళాశాలలు, పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ మాట్లాడుతూ నెట్, నీట్ పేపర్ లీకేజీతో దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, వెంటనే అవకతవకలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించి పరీక్షలను మళ్ళీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్‌టిఎను వెంటనే రద్దు చేయాలన్నారు. నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ జరిగి దేశమంతా ఆందోళన చెందుతుంటే మరోపక్క నెట్ పరీక్ష కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్‌పై నీలినీడలు అలుముకున్నాయన్నారు. కేంద్రం పరీక్షలను నిర్వహించలేని స్థితిలో ఉంటే రాష్ట్రాలకు అప్పజెప్పాలన్నారు. దేశ వ్యాప్తంగా ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వానికి పట్టింపు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భూమి కోసం, భుక్తి కోసం...



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః భూమి కోసం,భుక్తి కోసం ,వెట్టి చాకరీ కోసం విముక్తి కోసం పోరాడి నెలకొరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదుడు దొడ్డి కొమురయ్య చూపిన స్పూర్తిని కొనసాగించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య 78 వర్ధంతి సందర్భంగా పోతిరెడ్డి పల్లి చౌరస్తా కి సమీపంలో ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానకి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జయంతి ,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్పూర్తి నిచ్చిన వారే దొడ్డి కొమురయ్య అని అన్నారు.

## అపరిచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః ములుగు జిల్లా పరిధిలో గల ములుగు, వెంకటాపూర్,పస్రా, తాడ్వాయి, ఏటూరునాగారం పేరూరు, మంగపేట, వెంకటాపురం మండలాలలో గల గుత్తికోయ గూడాలను జిల్లా ఎస్పి ఆదేశాలతో పోలీస్‌స్టేషన్ అధికారులు తమ సిబ్బందితో కలిసి గుత్తికోయ గుంపులను సందర్శించారు. ఆదివాసీ ప్రజలు ఏజెన్సీ ప్రాంతాలలో దట్టమైన అడవులో నివసిస్తున్నందున వారికి విద్య, వైద్యం, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు అందించాలనే లక్ష్యంగా జిల్లా ఎస్పి దృష్టి సారించారు. జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలిస్తూ ప్రతి ఒక్కరూ గుత్తి కోయ గూడాలనుసందర్శించాలని, సత్ప్ర యోజనాలను వారికి తెలియజేయాలని పిల్లలను చదివించే దిశగా వారిని ప్రోత్సహించాలని, వర్షాకాలం లో విష జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించాలని, గర్భిణీల జాబితాను సేకరించాలని, వరదలు సంభవిస్తే ముందస్తు చర్యల్లో భాగంగా వారిని దవాఖానలకు తరలించే విధంగా సిద్దంగా ఉండాలని జిల్లా ఎస్పి తెలిపారు.వెంకటాపూర్, పస్రా, సమ్మక్క సారలమ్మ తాడ్వాయి, ఏటూరునాగారం, పేరూరు, వాజేడు, వెంకటాపురంమండలాలపరిధిలోనిగుత్తికోయ గూడాలను సంబంధిత ఎస్ఐలు సందర్శించారు. ఎవరూ కూడా అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించవద్దని, కొత్త వ్యక్తులు తమ గూడాలలో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## విప్లవ కెరటం..దొడ్డి కొమురయ్య



ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సాయుధ తెలంగాణ పోరాట యోదుడు విప్లవ కెరటం కామ్రేడ్ దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యోదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. రావినారాయణ రెడ్డి భవన్లో దొడ్డి కొమురయ్య 78 వ వర్ధంతి సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.రాజ్ కుమార్ మాట్లాడుతూ..భూమి కోసం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు కొమురయ్య అని గుర్తుచేశారు. జనగామ జిల్లా కడవెండిలో పుట్టి అప్పటి విస్నూరి దొర ఆగడాలకు అడ్డకట్ట వేయడానికి పోరాట పంథాను ఎన్నుకున్నాడన్నారు. మాతంగి రామ్ చెందర్, నూకల చంద్రమౌళి, సొత్కు ప్రవీన్‌కుమార్, జోసఫ్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గోన్నారు.

## సేవ చేయడం అదృష్టం



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజా ప్రతినిధిగా గెలిచి ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే కాంగ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి చివరి సర్వసభ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జెడ్పి సమావేశంలో జెడ్పిటిసి సభ్యుల పదవి కాలం పూర్తయిన సందర్భంగా జెడ్పిటిసిలకు పదవి విరమణ ఆత్మీయ వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎస్ఆర్, జెడ్‌పిటిసిలకు సన్మానం చేశారు.

## నిజాంపేట మండల అధికారిగా గోవిందు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలానికి ప్రత్యేక అధికారిగా గురువారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. నిన్నటి రోజున రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీల ఎంపీపీల పదవీకాలం ముగియడంతో జిల్లా వ్యవసాయ అధికారి అయినా యం.గోవిందు మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వినయ్, కార్యదర్శులు నర్సింలు, ఆపరేటర్లు శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, ఆఫీస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ ప్రత్యేక అధికారిగా రామ్‌రెడ్డి

**ప్రజాపక్షం/ కమలాపూర్‌:** డిప్యూటి డైరెక్టర్ బిసి వెల్ఫేర్, హన్మకొండ జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న జి. రాంరెడ్డి కమలాపూర్ మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. మండల అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో గురువారం వారి స్థానంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కమలాపూర్ మండల ప్రత్యేక అధికారిగా జి. రామ్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు.కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయపర్తి అధికారిగా నరేష్‌కుమార్ నాయుడు

**ప్రజాపక్షం/రాయపర్తి:**రాయపర్తి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా మత్స్యశాఖ అధికారి నరేష్ కుమార్ నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు మండల ఎంపీడీవో జి.కిషన్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తుల రామ్మోహన్,ఏపీవో కుమార్,సూపరింటేండెంట్ జానకి దేవి, పంచాయితీ కార్యదర్శులు గూగులోత్ అశోక్, భూక్యా మహేందర్, అంబేద్కర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/కొహెడః** కొహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన ఎడబోయిన ప్రహ్లాద్ రెడ్డి తల్లి మనెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులుగవ్వవంశీధర్‌రెడ్డిపరామర్శించారు. తంగళ్ళపల్లి ఎంపీటీసీ కోనె శేఖర్, బిఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి పిల్లి సంపత్ కుమార్, చుంచు శ్రీనివాస్, తంగళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తూరి రాజేందర్, తిప్పరవేని భాస్కర్, గుగ్గిళ్ళ కార్తీక్, పచ్చిమట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ స్కూల్స్ అనుమతిని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/కమలాపూర్‌:** కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలో ఉన్న కాకతీయ విద్యాలయం పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులకు డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ విజ్ఞప్తి చేశారు. కనీస సౌకర్యాలు లేకుండా పాఠశాల నడుపుతున్న కాకతీయ విద్యాలయం పాఠశాల విద్యార్థులకు అవసరం అయ్యే మూత్రశాలలు లేకుంటే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మూత్రశాలలు లేకుంటే మైయిన్ రోడ్ కి వచ్చి మలమూత్ర విసర్జన చేస్తున్నారని, మైయిన్ రోడ్ కి వచ్చి మలమూత్ర విసర్జన చేస్తున్నారని, మైయిన్ రోడ్ కావడం వల్ల విద్యార్థులకు ఏమైనా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేదని, ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఫైర్ సేఫ్టీ లేదని, ప్రాథమిక చికిత్స చేసే వస్తువులు లేవని, హైస్కూల్ కి అవసరం అయ్యే ఆట స్థలం లేదని, అయిన పాఠశాలకు పర్మిషన్ తీస్కోని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ విద్యార్థుల నుండి వేల ఫీజులు తీసుకుంటూ తల్లిదండ్రుల రక్తం పీలుస్తున్నారని అన్నారు. కాకతీయ విద్యాలయం స్కూల్స్ యజమాన్యం ప్రభుత్వ బడికి వెళ్ళే పిల్లలను మాయ మాటలు చెప్పి వారి పాఠశాలలో చేర్పించుకుంటున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు చదువు చెప్పడం లేదని, మాయమాటలు చెప్పి ప్రభుత్వ పాఠశాలల పైన అసత్య ప్రచారం చేస్తూ అమాయకమైన విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి కాకతీయ విద్యాలయం స్కూల్స్ లో చేర్పించుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాకతీయ విద్యాలయం స్కూల్స్ పర్మిషన్ ను రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## పెద్దకోర్పోల్‌మీదుగా బస్సు నడపాలి



**ప్రజాపక్షం/నెక్కొండః**మహబూబాద్ డిపో నుండి కొత్తగా వేములవాడ పుణ్యక్షేత్రానికి బస్సు సర్వీసును ఏర్పాటు చేయడం సంతోషకమైన విషయమని నర్సంపేట ఎంఎల్‌ఏ కంటెస్టెడ్ అభ్యర్థి, సామాజిక జాతీయ భావం గల ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్‌నాయక్ కొనియాడారు. ఈ బస్సు సర్వీసు వయా అలంకానిపేట మీదుగా ఉదయం వెళుతుందని ఈ సర్వీసు తిరుగు ప్రయాణంలో సాయంత్రం వయా పెద్ద కోర్పోల్ మీదుగా వచ్చేలా చూడాలని డిఎంకు ప్రజా ప్రతినిధులకు సవినయంగా తెలిపార. అప్ అండ్ డౌన్ ఏదైనా సరే వివిధ గ్రామాలకు కలుపుతూ పెద్ద కోర్పోల్ గ్రామం మీదుగా బస్సు సర్వీస్ వచ్చేలా చూడాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

## రుణాలు సకాలంలో చెల్లించి సహకరించాలి



**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్గా బ్యాంక్ మేనేజర్గా నరేష్ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న అనిప్ బదిలీపై విశాఖపట్నం వెళ్ళారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద యూనియన్ బ్యాంక్ మేనేజర్గా పనిచేస్తున్న నరేష్ బదిలీపై నెక్కొండ యూనిన్ బ్యాంక్ మేనేజర్గా వచ్చారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కస్టమర్లు బ్యాంక్ నిబంధనలకు సహకరించాలని తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి బ్యాం క్ అభివృద్ధికి కృషి చేయాలని, సిబ్బంది అన్ని వేళలా కస్టమర్ల కోసం అందుబాటులో ఉంటామని ఆయన అన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



**ప్రజాపక్షం/వెంకటాపూర్‌:** వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల నర్సింగాపూర్‌లో గత ఆరు సంవత్సరాలుగా పనిచేసి ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో పదోన్నతి పొందిన ఎల్ఎఫ్ఎల్ ప్రధాన ఉపాధ్యాయులుగా ప్రాథమిక పాఠశాల కాశిందేవిపేటకు వెళ్ళడం జరిగింది. నర్సింగాపూర్ పాఠశాలకు బదిలీపై వెళ్ళిన సుంకరి సందీప్‌కు వీడ్కోలు ఘన సన్మానం జరిగింది. ఈ సమావేశం పాఠశాలకు నూతనంగా ఇటీవల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకున్న మహమ్మద్ సర్వర్ ఆహ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ సందీప్ ఉపాధ్యాయులుగా గత ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి జీవితాలను భావి భారత పౌరులుగా తీర్చి వివిధ స్థాయిల నుండి ఉన్నత స్థాయిలకు చేర్చే విధంగా చేశారని కొనియాడారు. ఇటీవల బదిలీపై నర్సింగాపూర్‌కు వచ్చిన సర్వర్ ఆహ్మద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రవి, ఎల్ఎఫ్ఎల్ , లక్ష్మీ దేవిపేట, బండి సురేష్, పిఆర్‌టియూ రాష్ట్ర నాయకులు, పెండ్యాల సలేంద్రం, కలాం ఫౌండేషన్‌ఆర్గనైజేషన్‌సెక్రటరీ,ఉపాధ్యాయులు మాదాసు సుమన్, వేణు, సాంబయ్య, ఎర్రబెల్లి సరోజన, అంగన్‌వాడీ టీచర్, బస్వర్ రమ, వివో పాఠశాల చైర్మన్, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ మర్చిపోకుండా ధరించాలని ఏటూరు నాగారం ఎస్ఐ ఎస్.కె తాజుద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐటిడిఏ ఎదుట బస్టాండ్ ప్రాంతంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, వాహనదారులు మిమ్మల్ని మీరు సురక్షితంగా ఉంచుకోవడానికి ఎలాంటి హాని జరగకుండా ఉండడానికి నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు లేదా రోడ్డుపై నడుస్తున్నప్పుడు. మీ ఫోన్ ఎప్పుడు ఉపయోగించకూడదన్నారు. మీ భద్రత మీ చేతుల్లోనే ఉందని ఎల్లప్పుడు గుర్తుంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డుపై వాహనాలు నిలుపరాదు రోడ్డుకు ఇరువైపున పలు వ్యాపార సముదాయాల ముందు ద్విచక్ర వాహనాలు ఆటోలు ఇతర వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం. అతివేగం ప్రమాదకరమైన డ్రైవింగ్, మద్యం సేవించిడ్రైవింగ్‌చేయడం. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, ద్విచక్రవాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయడం తప్పు అని హెచ్చరించారు.

## ఎల్‌ఒసి అందజేత



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని రాజిపేట గ్రామానికి చెందిన మాసని రవి అనే యువకుడికి చేతికి గాయం కాగా శస్త్ర చికిత్స కొరకు 50 వేల రూపాయల ఎల్ఓసిని నర్సాపూర్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి గురువారం నర్సాపూర్ లోని ఆమె నివాసంలో రవి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజిపేట మాజీ సర్పంచ్ మహమ్మద్ పాషా, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, నాయకులు సత్యం గౌడ్, నర్సాపూర్ పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనదుర్గా ప్రాజెక్టులో మునిగి యువకుడు మృతి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** నీట మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని వనదుర్గా ప్రాజెక్టులో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి కి చెందిన బర్ల రాజు (28) టిఎస్ 99 యూట్యూబ్ చానెల్ లో రిపోర్టర్ గా పనిచేస్తున్నాడు. గురువారం స్నేహితులతో కలిసి ఏడుపాయలకు వచ్చాడు. వనదుర్గమ్మ దర్శనం అనంతరం ఆలయ సమీపంలో ఉన్న వనదుర్గా ప్రాజెక్టు వద్దకు వెళ్లారు. ఈత కొడుతూ చాలా సేపు స్నానం చేశారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడు. దీంతో అక్కడే ఉన్న స్నేహితులు స్థానికులకు సమాచారం అందించారు. స్థానికుల సాయంతో ప్రాజెక్టులో గాలించగా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలించగా మృతదేహం లభ్యమయింది. మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## వేం నరేందర్‌రెడ్డితో భేటీ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్‌:**ప్రభుత్వ అధికార ప్రతినిధి వేం నరేందర్‌రెడ్డిని స్వగ్రామం కేసముద్రంలో కాంగ్రెస్ నాయకులుఉ ముత్యాల విజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో గండి సీతారాంగౌడ్, రావూరి ప్రశాంత్, తాళ్తూరి కొండలరావు, గజ్జల చందు, సంద కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి..



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన నందిగామ ఆంజనేయులు వెన్నుముకకు సంబంధించిన శస్త్రచికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేరడం జరిగింది. పార్టీ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆంజనేయులు శస్త్రచికిత్స కోసం రూ.3లక్షల ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులు కొమ్మూరికి కృతజ్ఞతలు తెలిపారు. జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, సర్వల నర్సింగరావు, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ కాగితపురం మహేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్‌నాయకులు గొలుసుల దుర్గేష్, మచ్చ ప్రవీణ్, వంగ సురేందర్‌రెడ్డి, రఘు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పెద్ద చెరువుకు మరమ్మతు

ప్రజాపక్షం/ఆత్మకూరు : శిథిలావస్థలో ఉన్న ఆత్మకూరు పెద్ద చెరువు మరమ్మతు పనులు గురువారం ప్రారంభం అయ్యాయి.ఈ పనులను ఎంపిపి మార్క సుమలత, జెడ్పీటిసి కక్కెర్ల రాధిక ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ఆత్మకూరు పెద్ద చెరువు కట్ట దుస్థితిని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి ఒక రైతు బిడ్డగ చెరువును పరిశీలించి అధికారులకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని ఆదేశించారని అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకే పనులను ప్రారంభించడం జరుగుతున్నదని చెప్పారు. అందరూ సహకరించాలన్నారు. ఆత్మకూరు, కామారం రైతులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు,కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, పరకాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి, దాసరి బిక్షపతి,మత్స్య శాఖ చైర్మన్ భయ్యా తిరుపతి,ఆత్మకూరు టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అలువాల రవి,మాజీ సర్పంచ్ సామెల్, మత్స్య శాఖ డైరెక్టర్ కుక్కల రఘు, గుండెబోయిన బిక్షపతి,భయ్యా నరేష్,సీనియర్ నాయకులు ఉప్పుల సుదర్శన్,మాజీ వార్డు సభ్యులు రవి యాదవ్,కె. క్రిష్ణా రెడ్డి, మల్లారెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రేవూరి ప్రకాష్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

ప్రజాపక్షం/ఆత్మకూరు : ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు అన్నారు.ఆత్మకూరు మండల కేంద్రంలో గురువారం వాసు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి నర్సంపేట నుండి పలు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల మన్ననలు పొందిన రేవూరికి తెలంగాణ ప్రభుత్వంలో క్యాబినెట్ హోదా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసుతో పాటు ఆత్మకూరు పిఎసిఎస్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బూర రాజేందర్,అల్వాల రవి తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుతోనే లాభాలొస్తాయి



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలో నందిగామ గ్రామంలో రైతులు వేసిన టువంటి పచ్చి రొట్ట పంట జీలుగను జిల్లా వ్యవసాయ అధికారి గోవింద గురువారం రోజున సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పచ్చిరొట్ట పంటలను పండించి భూమిలో కలియ దున్నడం వల్ల భూమిలో పోషకాలు పెరిగి పంటల దిగుబడి పెరుగుతుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గి రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు రైతులతో ఈ వర్షాకాలంలో వేస్తున్నటు వంటి వివిధ పంటల యజమాన్య పద్ధతుల గూర్చి ఎరువుల యాజమాన్యం పద్ధతుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజనారాయణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీలత, కావేరి, గ్రామ రైతులు గెల్లు శ్రీశైలం, చందు, బుచ్చ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పోగాకు వల్ల నష్టాలనేకం.. వాటి జోలికెళ్లొద్దు



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: పోగాకు తయారయిన వస్తువులను మనిషి ఉపయోగించడం ఆరోగ్యానికి హానికరమని పోగాకు నియంత్రణ విభాగం జిల్లా సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా కల్హేర్ మండలం లోని గవర్నమెంట్ హై స్కూల్ ,జూనియర్ కళాశాల వద్ద అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోగాకు ఉత్పత్తులు మనిషి వాడకం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని ప్రతి ఒక్కరు పోగాకు వల్ల జరిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోగాకు ఉత్పత్తులైన బీడీ,చుట్టా , సిగిరెట్ ,జరదా తంబాకు, పాన్ ,మసాల లాంటివి ఉపయోగించరాదన్నారు. వీటి వాడకల వల్ల మనుష్యు హైపర్ టెన్షన్ నోటీ క్యాన్సర్, శ్వాస కోస , గుండె సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. అదే విధంగా బహిరంగా ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని రూ. 200లు జరిమాన కూడా విధిస్తామన్నారు. విద్యాలయాలలో చుట్టూ ఉత్పత్తుల అమ్మకం నిషేదం ,విద్యాలయాలు చుట్టూ ఎవరైన పోగాకు ఉత్పత్తి అమ్మినచో జరమానా విధిచడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ రెడ్డి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మల్లికాంబ మనోవికాస కేంద్రంలో దయాకర్‌కు అభినందన



ప్రజాపక్షం/రాయపర్తి: రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు గురువారం హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక వికలాంగులకు అన్నదానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేశారని అన్నారు. వారు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. రాయపర్తి బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు పోగులకొండ వేణు, బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి, కుంట మధు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి మాజీ ఎంపిపి తడక రాణి శ్రీకాంత్



ప్రజాపక్షం/ కమలాపూర్: భీమదేవరపల్లి మండలంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కమలాపూర్ ఎంపిపి తడక రాణి శ్రీకాంత్ గౌడ్ బిఆర్ఎస్ నుండి దాదాపు 50 మందికి పైగా ముఖ్యనేతలు, కార్యకర్తలను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... పార్టీలో చేరిన వారికి స్వాగతం అని, కమలాపూర్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీని బలపర్చండని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను హుజూరాబాద్ లో ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజల కోసం పార్టీ కోసం పనిచేస్తున్న ప్రణవ్‌కి మరింత బలం చేకూర్చండి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల నాయకులు హాజరయ్యారు.

## వినయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ



ప్రజాపక్ష/జగదేవ్‌పూర్ : ఎంపిపి, ఎంపిటిసిల పదవి కాలం గురువారంతో ముగిసిపోవడంతో ఇక నుండి ప్రత్యేక అధికారులు పాలన కొనసాగనున్నది. ప్రభుత్వం ఆదేశాల మేరకు జగదేవ్‌పూర్ మండలం ప్రత్యేక అధికారిగా వినయ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## రైతు సంక్షేమ పథకాలు యధావిధిగా అమలు చేయాలి



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం గత ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను యధావిధిగా అమలు చేయాలని జగదేవ్‌పూర్ పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం జగదేవ్‌పూర్ వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వ్యవసాయాధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా, రైతు పథకాలపై రైతుల నుండి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టే రైతు సంక్షేమ పథకాలపై రైతుల అభిప్రాయాలను సేకరించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేయనున్నట్లు మం డల వ్యవసాయాధికారి వసంతరావు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పిఎసిఎస్ బ్యాంకు మేనేజర్ నాగభూషణం, సిఈఒ రాములు, రైతులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెం మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

ప్రజాపక్షం/ఏటూరు నాగారం: ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, నీతి ఆయోగ్ ప్రొఫెషనల్ అధికారిని గాయత్రితో కలిసి కన్నాయిగూడెం ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంలో సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ములుగు జిల్లాలో కన్నాయిగూడెం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంగా ఎంపికైందని దానిలో భాగంగా సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని జూలై 4వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూచించిన ఆరు సూచికలను ప్రామాణికంగా తీసుకొని పూర్తిగా మండలంలో అమలు చేయాలని, ఆస్పిరేషనల్ బ్లాక్లు ఇన్స్పిరేషనల్ బాక్స్లుగా మార్చడానికి అన్ని రంగాల్లో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి నీతి ఆయోగ్ సూచించిన 6 సూచికలను మూడు నెలల ప్రణాళిక లో 100 అమలు




పరిచడానికి సంపూర్ణత అభియాన్ మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు. నీతి ఆయోగ్ అందించిన సూచికల్లో ముఖ్యంగా వైద్యరంగం, పౌష్టికాహారం, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం ఈ నాలుగు రంగాల్లో కన్నాయిగూడెం మండలంలోని ప్రజలకు అందించడానికి నీతి ఆయోగ్ మూడు నెలల సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. వైద్యరంగంలో ప్రతి గర్భిణీ తన మొదటి త్రైమాసికంలో దగ్గర్లో ఉన్న సబ్ సెంటర్లో లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదు చేసుకుని గర్భిణీగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పూర్తిగా తెలుసుకోవాలని దీని ద్వారా తల్లి మరియు జన్మించే శిశువు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. 30 సంవత్సరాలు పైబడిన మండలంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి బిపి మరియు దయాబెటిస్ పరీక్షలు చేసుకుని దానికి సంబంధించిన ఆరోగ్య మరియు వైద్య నియమాలు పాటించి ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు. పౌష్టికాహార రంగంలో ప్రతి గర్భిణీ మహిళా ఉన్న అంగన్వాడి తనకు అందించే సప్లమెంటరీ న్యూట్రిషన్ అందుకొని తాను మరియు జన్మనిచ్చే శిశువుకి సంపూర్ణ ఆరోగ్యానికి నాంది పలకడానికి ఈ ప్రోగ్రాం ఉపయోగపడుతుందని, వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రతి ఒక్క రైతు నేలలో ఉన్న లవణాలను గుర్తించి వాటికి సంబంధించి పంటలు వేసుకోవడానికి , వారి వ్యవసాయ భూముల్లో నేల పరీక్షలు చేసి ఆ నేల లో ఉన్న లవణాలను గుర్తించి దానికి తగిన పంట వేసుకొని రైతులకు మంచి దిగుబడి రావడానికి నీతి ఆయోగ్ సాయిల్ హెల్త్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. స్థానిక ఆశ్రమ బాలుల పాఠశాలలో ఈ సంపూర్ణ అభియాన్ గురించి వ్యాసరచన పోటీలు మరియు పోస్టర్ కాంపిటీషన్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎంహెచ్‌ఓ అప్పయ్య, డిడబ్ల్యుఓ స్వర్ణలత లెనిన తదితరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు.. ఉద్యమకారుడు కొమురయ్య



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమకారుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి అన్నారు. బుధవారం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని సంక్షేమభవన్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం అవడానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణమని, తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సిహెచ్ రవీందర్ రెడ్డి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాజ్‌కుమార్, దొడ్డి కొమురయ్య వారసుడు మేకల మహేందర్, ముంజాల బిక్షపతి, సంక్షేమ భవన్ కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు సరిత, మానస, రేణుక, కుమారస్వామి, ప్రతాప్, జి గోపాల్‌చారి, రత్నాకర్, నాలుగవ తరగతుల ఉద్యోగులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గజ్వేల్:** తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లో దివంగత దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో దొడ్డి కొమరయ్య పాత్ర కీలకమని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అంకితమైనట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కురుమల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇద్దరికీ టికెట్లు ఇవ్వడంతో పాటు ఒకరికి పార్టీ విప్ గా కాంగ్రెస్ నియమించినట్లు గుర్తు చేశారు. గొర్రెల పంపిణీ కార్యక్రమం తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని, అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతి కారణంగానే ఈ పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, అయితే ఇందుకు కొంత సమయం పడుతుందని ఆయన చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చేందుకు కృషి చేస్తుండగా, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజి చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర కురుమ పోరాట సమితి అధ్యక్షులు బింగి స్వామి, నాయకులు నరేందర్ రెడ్డి, మోహన్, మొనగారి రాజు, సర్దార్ ఖాన్, రాములు గౌడ్, రమేష్ గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు



రాపర్తి సోమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



దున్నేవాడికి భూమి కావాలని, వెట్టిచాకిరి విముక్తి కోసం, దొరలు, జమిందారులను ఎదురించి పోరాడిన మహావ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో రైతులకు 10లక్షల ఎకరాల భూమిని పంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాట సుధాకర్, ఎస్‌కె ఇక్బాల్, నల్లతీగల శ్రీనివాస్, బంగారు చిరంజీవి, సిద్ధం సోమన్న, సాకి నర్సింగ్, తాటికాయల రేణుక, మారేపల్లి బాబు, వెంకటేష్, నల్ల తీగల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలంయలో దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోథ్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, విసునూరు గడీలను నేల గూర్చిన ఉద్యమ దిశాలి దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఈ



కార్యక్రమంలో పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల యూత్ అధ్యక్షుడు ఎండి.మహముద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, మండల ఎస్టీల అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఉళ్ళేంగుల నర్సయ్య, గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకన్న, గారే బిక్షపతి, మల్యాల నరసింహమూర్తి, డిజె శీను, రామ నాయక్‌పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో కొమ్మూరి వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించి ఆనాడే ఉద్యమ బీజాలు వేసిన యోధుడు దొడ్డి కొమురయ్య అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొడకండ్ల:** నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం దొడ్డి కొమురయ్య అమరత్వమేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా కొడకండ్ల మండల అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణ పరిధిలో అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన దొడ్డి కొమురయ్య ఫోటోకు పూలమాలల వేసి సత్యనారాయణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆశయాలకు అనుగుణంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డిలు ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, పట్టణ శాఖ అధ్యక్షులు రవీందర్ నేత, పార్టీ నాయకులు కుందూరు అమరేందర్‌రెడ్డి, నాయకులు సుధీర్ నాయక్, వీర్యా నాయక్, డాక్టర్ ఐత రాజు, జగన్మోహన్‌రెడ్డి, సోమారపు ఐలయ్య, క్రాంతి కుమార్, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తన ప్రాణాలను సైతం పనంగా పెట్టిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. వారి ఆశయ సాధన కొరకు కృషి చేయాలన్నారు. కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి వట్టిపల్లి సంపత్, జిల్లా నాయకులు చౌదరిపల్లి విజయభాస్కర్, శేఖర్, మల్లేశం, ఎంపీటీసీలు కేమిడి బిక్షపతి, బర్ల మాధవి కుమార్, జీడికల్ దేవస్థాన చైర్మన్ సానిక మధు, మాజీ సర్పంచ్ గొరిగె మదార్ పాల్గొన్నారు.

**సీపీఐ ఆధ్వర్యంలో...**

దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి రావుల సదానందం మండలంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు చీటూర్ ఎల్లయ్య, సోమస్వామి, ఉపేందర్, కుమార్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిల ఆగడాలకు చెక్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:**ఆకతాయిల ఆగడాలకు చెక్ వేసారు. సుమారు 3 లక్షల విలువ గల 72 మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం చేశారు. సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ చెన్నూరి రూపేష్ హెచ్చరించారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణానికి ట్రాపిక్ ఎన్ఫోర్స్‌మెంట్ పని చేస్తుందని, ప్రజలు విదిగా ట్రాపిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్మంగా ఎస్పీ జిల్లాకలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు మీడియాతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు సైలెన్సర్ మాడిపై చేసి పెద్ద శబ్దాలతో సౌండ్ పోల్యూషన్ చేస్తూ సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి వాహనదారులకు గుర్తించడానికై సంగారెడ్డి ట్రాపిక్ పోలీసులు గత వారం రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మాడిఫైడ్ పై లెన్సర్లు గల 72 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటి నుండి సైలెన్సర్ తీసివేయించి ఈ రోజు కలెక్టరేట్ ఎదురుగా రోడ్డు రోలర్ తో తొక్కాస్తు ధ్వంసం చేయడల జరుగుతుందన్నారు. సైలెన్సర్లను ఏలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు సైలెన్సర్ మాడిపై చేసిన మెకనిక్ లపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయడము జరుగుతుందని హెచ్చరించారు.

## పదవీ విరమణ సన్మానం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** గత ఐదు సంవత్సరాల నుండి ఎంపీటీసీగా ప్రజలకు సేవలందించినందుకు చాలా గర్వంగా ఉందని కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో గురువారం కాళేశ్వరం తాజా మాజీ ఎంపీటీసీ రెవెల్లి మమత నాగరాజు ఎంపీటీసీ పదవీ విరమణ చేసిన సందర్భంగా ఎంపీటీసీ దంపతులను పలువురు కాంగ్రెస్ శ్రేణులు శాలువా కప్పి సన్మానించారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొంది ప్రజాసేవ చేయాలని వారు ఆకాంక్షించారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, సీనియర్ నాయకులు గందెసిరి మధుసూదన్, మాజీ ఉపసర్పంచ్ సుల్తాన్, మజీద్ సదర్ సయ్యద్ సమద్, మాజీ వార్డు సభ్యులు బందెల సురేష్, సయ్యద్ ఇమ్రాన్, కావేరి రామకృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు నాల్గో తరగతి విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో అండర్8 జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన 4వ తరగతి విద్యార్థి రడపాక రాయల్ భీమ్ ఎంపికయ్యారని హెచ్ఎం రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన పలు పోటీలలో రన్నింగ్, 50 మీటర్స్, 300 మీటర్స్ స్టాండింగ్ జంప్ కాంపిటీషన్లలో అన్ని పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం పొందడం జరిగిందన్నారు. ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. దీంతో విద్యార్థి రాయల్‌భీమ్‌ని ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలో ఈరబత్తిని కాంతం అనారోగ్యంతో మృతిచెందగా స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య కాంతం పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబానకి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. మండల నాయకులు కన్నా సోమశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడాల మధు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక సంస్థలకు అరకొర నిధులు కెటాయించినా పరిచయాలతో మండలానికి నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. అధికారులు మంచి సహకారం అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిధులే కాకుండా తన సొంత నిధులతో యువత కోసం ఓపెన్ జిమ్, లైబ్రరీలను ఏర్పాటుచేశానన్నారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు వైద్య ఖర్చుల నిమిత్తం, వైద్య ఖర్చుల కోసం సహాయం చేయడం జరిగిందన్నారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన లింగాలఘనపురం మండల ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.

## స్పెషల్ ఆఫీసర్‌గా కెఆర్ లత

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లా హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి కేఆర్ లత మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు మండల ప్రజాపరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా గురువారం బాధ్యతలను స్వీకరించడం జరిగింది. అందరూ సహకరించాలని ఆయన సూచించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప ఆస్కారుడు



**ప్రజాపక్షం/చిట్యాల:** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మారుమూల ప్రాంతమైనచిట్యాల మండలం చల్లగారిగ గ్రామానికి చెందిన కనుకుంట్ల చంద్రబోస్ ఆర్ ఆర్ ఆర్ సినిమాలో పాట రాసి ప్రపంచ దేశాలే కొనియాడే విధంగాఆస్కార్ అవార్డు సొంతం చేసుకొని ఆస్కార్ గ్రహీత గా సిని గేయ రచయిత చంద్రబోస్ తన పుట్టిన ఊరు చల్లగరిగ గ్రామానికి తనకు దక్కిన ఆస్కార్ అవార్డు వచ్చిన సమయంలో తన గ్రామానికి ఆస్కార్ గ్రంథాలయం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చి, ఆ హామీని నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి చంద్రబోస్ అని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చల్లగా గ్రామంలో నిర్మించిన ఆస్కార్ గ్రంథాలయాన్ని తన సొంత డబ్బులతో ఊరు మీది ఉన్న మమకారంతో రూ.36 లక్షలతో చల్లగరిగ గ్రామంలో అన్ని అంగులతో ఏర్పాటు చేసిన తనకు వచ్చిన ఆస్కార్ అవార్డు పేరున ఆస్కార్ గ్రంథాలయంగా బోసు నామకరణ చేయడం చాలాఅరుదైన గౌరవ మనీ చంద్రబోస్ తో కలిసి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు లైబ్రరీ ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని చంద్ర బోస్ తో కలిసి ఆవిష్కరించి, చెట్టు నాటారు. అనంతరం రూ.36 లక్షలతో రెండంతస్తులతో ఏర్పాటు చేసిన లైబ్రరీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ, పుట్టిన ఊరు కోసం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి చంద్రబోస్ అని కొనియాడుతు చంద్రబోస్ తన చిన్నతనంలో ఇదే స్థలంలో ఉన్న పాత లైబ్రరీ లోనే చదువుకుని ఇప్పుడు ఈ స్థాయికి ఎదిగారని తెలిపారు. తన వంతుగా లైబ్రరీ కోసం తన15 లక్షలు ఇస్తున్నట్లు ఎంఎల్ఏ సభాముఖంగా తెలిపారు. అనంతరం చంద్రబోస్ కు శాలువ కప్పి, జ్ఞాపికను అందించి ఘన సన్మానం చేశారు. చివరగా ఆర్ఆర్ఆర్ సినిమాలో చంద్రబోస్ రాసిన నాటు నాటు పాట పాడి చంద్రబోస్ సందడి చేశారు. ఎమ్మెల్యే జిఎస్ఆర్ నా సొంత నియోజకవర్గంలో ఇంత మంచి కళాకారులు ఉండడం గర్వంగా ఉందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ సతీమణి సుచరిత తన తండ్రి నరసయ్య సోదరుడు కనుకుంట్ల రాజేందర్, గ్రంథాలయ సిబ్బంది మాజీ ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్, సినీ ప్రముఖులు పెద్దలు,నాయకులున్నారు.

# అభివృద్ధికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** అభివృద్ధికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో చివరిరోజు అన్ని ఫైళ్లపై సంతకాలు చేసి అధికారులను, ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. మండలంలో అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రతీ ఒక్కరు మండల అభివృద్ధికి వారివంతుగా తనకు సహకరించడంతోనే మండలానికి పలు అవార్డులు రావడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా, ఎంపీటీసీ నువ్వుల దశరథ, సీనియర్ నాయకులు గడ్డమీది కృష్ణ, అశోక్‌గౌడ్, నరేందర్, ఆంజనేయులు, శ్రీనివాస్, హర్జనాయక్, తదితరులు ఉన్నారు.

# అంకిత భావంతో పనిచేయాలి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** ఒక ప్రజా ప్రతినిది తన ప్రాంత ప్రజల అభివృద్ధికి తన ప్రాంత అభివృద్ధికి ఒక స్పష్టమైన దృక్పథంతో ముందుకు పోతే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ, జైపాల్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సాదారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు. ముఖ్య అథితులుగా హాజరైనారు. మెదక్, జహీరాబాద్ ఎంపీఎపీలు ,జడ్పీటీసీలు సభ్యులు ఎంపిటీసీ సభ్యుల సమక్షంలో శాఖల వారిగా జరిగిన అభివృద్ధి అంశాలపై న జిల్లా పరిషత్ చైర్మన్ ముందుగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి జడ్పీటీసీ త న ఐదేళ్ల కాలంలో తన ప్రాంతానిన అభివృద్ధి చేసుకోవడానికి ఉన్న కొద్ది పాటి బడ్జెట్‌ల భాధ్యతగా పనులు చేసుకున్నారని అన్నారు. ప్రజాసేవచేయాలన్నారు.

# వజ్రోత్సవ వనమహోత్సవానికి ఏర్పాట్లు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** జిల్లాలో వజ్రోత్సవ వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అందుకు ప్రతి శాఖకు ఇచ్చన టార్గెట్‌ను పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మొత్తం 21 లక్ష 62 వేల 7 వందల మొక్కలను వన మహోత్సవ కార్యక్రమంలో నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.అన్ని ప్రభుత్వ పాఠశాల్లో,గురుకుల హాస్టల్‌లో పిల్లలతో మొక్కలు నాటించాలని విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డికి,బీసి వెల్ఫేర్ అధికారి సరోజనకు తెలిపారు.ఏఎంసి గోడౌన్లలో,కెనాల్లాకు ఇరుప్రక్కల,మొక్కలను నాటాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రాష్ట్ర రవాణ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌లో పాల్గొంటారని తెలిపారు.పది రోజుల్లో ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసి ఎఫ్ఎంఎస్ సైట్‌లో మొక్కలు నాటిన ప్రదేశం,మొక్క వివరాలను అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు.అధికారులు ఎంచుకున్న గ్రామాల్లో మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోని స్థానిక మండల ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు సమన్వయంతో కలిసి పని చేసి వన మహోత్సవ యజ్ఞాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్‌వో పుట్ల శ్రీనివాస్,పంచాయితీ అధికారి దేవకి దేవి,పశు సంవర్ధక శాఖ అధికారి జగన్నాథ్ రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి మహేష్,ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ,జడ్పీసిఈవో రమేష్,మున్సిపల్ కమిషనర్లు,ఆయా శాఖల అధికారులుపాల్గొన్నారు.

# వివేకానందుడు ఆశయాలు నిరంతరం కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద 122వ వర్ధంతి పురస్కరించుకొని గురువారం మండల టీ అర్ యస్ పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. వివేకానంద ఆశయాలు కొనసాగించే విధంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమం లో అత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు, సీనియర్ నాయకులు సిల్వర్ కుమారస్వామి, జాన్నురాములు, మండల యూత్ పోనుగోటి చందర్ రావు, మైనాల శ్యామలరావు, కొండేటి సంపత్, పిట్టల రాజు, కంజర్ల రవీందర్, మదిషెట్టి లక్ష్మణ్, పట్టణ యూత్ తిరుపతి, సురేష్, అయిత, ఎల్లయ్య, గబ్బిట బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్

**ప్రజాపక్షం/నెక్కొండః** నీట్ పేపర్ లీకేజి వివరిస్తూ ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ పలు విద్యార్థి సంఘాల పిలుపు మేరకు వరంగల్ జిల్లా నెక్కొండ మండల ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల్లో బంద్ నిర్వహించారు. ఈ బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా విద్యా సంఘాల నేతలు మాట్లాడుతూ మరల పరీక్షలు నిర్వహించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని పరీక్షల నిర్వహణ రాష్ట్రాలకు అప్పగించాలని, పలు డిమాండ్లతో పాఠశాలలు, కళాశాలల్లో వినతిపత్రాలు సమర్పించారు.

## భరోసా కేంద్రం అండగా ఉంటుంది

**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి:** లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ గారి ఆదేశాలమేరకు జిల్లా కేంద్రం నర్సంపేట బైపాస్ రోడ్డుకు ఉన్న భరోసా సెంటర్ ను అడిషనల్ ఎస్పీ సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి, పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో భరోసా కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్సై రమాదేవి, భరోసా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు దయన్న

**ప్రజాపక్షం/తొర్రూరు :** పాలకుర్తి అభివృద్ధి ప్రధాత, నిత్యం జనం మద్యలో ఉండే ప్రజా నాయకుడు, జన హృదయ నేత ఎర్రబెల్లి దయన్న అని తొర్రూరు జెడ్పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ తొర్రూరు మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు చకిలెల మణిరాజ్, తూర్పాటి రవి ఆద్వర్యంలో మెగా రక్తదాన శిభిరం, మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమాలకు ముఖ్య అథిధులుగా పాల్గొని బిఆర్ఎస్ కార్యకర్తల మద్య కేక్ కట్ చేసిన అనంతరం స్థానిక విశ్రాంతి భవనంలో మెగా రక్తదాన శిభిరం నిర్వహించి సుమారు 60 యూనిట్ల రక్తాన్ని రెడ్ క్రాస్ సంస్థకు అందించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి అనునిత్యం పాటుపడి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దిన ఘనత దయాకర్‌రావుదేనని వారు అన్నారు. ప్రజా సమస్యలకోసం నిత్యం పరితపించే నాయకుడు దయన్న అని, ఆయన శత వసంతాలు బతికి ప్రజాసేవలో మరింత సేవ చేయాలన్నారు. మాజీ ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, నాయకులు నలమాస ప్రమోద్, కర్నె నాగరాజు, వీరభద్రారావు, వీరారెడ్డి, భూసాని ఉప్పలయ్య, రాయిశెట్టి వెంకన్న, ఉపేందర్, అశయ్య, మహంకాళి భూపతి, వెంకటరెడ్డి, జనార్ధన్ రాజు, ఎర్రం రాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభిప్రాయాలే కీలకం

**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలుకు రైతుల అభిప్రాయాలే కీలకమని పాలకుర్తి నియోజకవర్గ ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు మండల కేంద్రంలో రైతు వేదికలో తొర్రూరు పీఏసీఎస్ ఆద్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక మహాజన సభకు చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి ముఖ్య అథిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతు భరోసా పథకాన్ని ఏవిధంగా అమలు చేయాలో రాష్ట్ర ప్రభుత్వం సబ్ కమిటీని నియమించిందని, అంతే కాకుండా రైతుల సలహాలను, సూచనలను స్వీకరించి పక్కాగా అమలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈసభలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రైతుల సలహాలను, సూచనలను సేకరించి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈసందర్భంగా అమ్మాపురం గ్రామానికి చెందిన రైతు ముద్దం మహబూబ్ రెడ్డి, మడిపల్లి, చింతలపల్లి, తొర్రూరు గ్రామాల రైతులు తమ సలహాలను, సూచనలను తెలిపారు.